ఎల్ఆర్ఎస్ 2020పై టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

కలెక్టరేట్, సెప్టెంబర్ 11 : జిల్లాలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి కలెక్టరేట్‌లో సంప్రదించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. బుధవారం ఎల్ఆర్ఎస్ 2020పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అనధికార లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం జిల్లా ప్రజలు తమ సందేహాల నివృత్తి, ఫిర్యాదుల కోసం 18002331495 టోల్ ఫ్రీ నంబర్‌లో సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇక్కడ ఏర్పాట్లను ఎల్ఆర్ఎస్ 2020 నోడల్ ఆఫీసర్ అన్సార్ పరిశీలించారు.

కలెక్టరేట్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఏర్పాటు చేసిన ఎల్ఆర్ఎస్ కౌంటర్

ఇందిరా మహిళా శక్తిపై అవగాహన కల్పించాలి

- సెర్ప్ కమిషనర్ దివ్య దేవరాజన్ • వీసీ ద్వారా సమీక్ష

కలెక్టరేట్, సెప్టెంబర్ 11 : ఇందిరా మహిళా శక్తి పథకంపై మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలని సెర్ప్ కమిషనర్ దివ్య దేవరాజన్ ఆదేశించారు. బుధవారం ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళా సంఘాలకు అందించే వివిధ పథకాలపై హైదరాబాద్ నుంచి సెర్ప్ కమిషనర్, ఎనిమల్ అండ్ హస్బెండ్రీ, మత్స్య శాఖల నుంచి శాఖ బాధ్యులకు వీడియో కాన్ఫరెన్స్‌లో అన్ని జిల్లాల అదనపు, లోకల్ బాడీస్ కలెక్టర్లు, డీఆర్డీవోలు, వెటర్నరీ, మత్స్యశాఖ అధికారులతో మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా పాడి గేదెలు, కోడి పిల్లల పెంపకం తదితర అంశాలపై వివరించారు. ఈ కాన్ఫరెన్స్‌లో జిల్లా నుంచి అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, డీఆర్డీవో శేషాద్రి, జిల్లా వెటర్నరీ అధికారి రవీందర్‌రెడ్డి, డీఆర్డీవో డీపీఎం పద్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ నుంచి వీసీలో పాల్గొన్న అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, అధికారులు

'వర్గీకరణ రాజ్యాంగబద్ధం కాదు'

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 11: ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగబద్ధం కాదని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక సంఘం సభ్యులు ఆరోపించారు. వర్గీకరణకు రాష్ట్రాలకిచ్చే అధికారంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ రాం చందర్‌కు వినతిపత్రం అందించారు. ఇక్కడ సంఘం జిల్లా నాయకులు రొడ్డ రామచంద్రం, ఎడ్ల రాజ్‌కుమార్, నాయకులు ఎడ్ల సందీప్, లింగాల దాసు, అంబటి రవి, నీరటి రాజు, రామిండ్ల దేవదానం, జీడి శ్రీనివాస్, రామిండ్ల సూర్యం, ఉత్తం ప్రసాద్, భిక్షపతి తదితరులున్నారు.

ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ నాయకులు

పౌష్టికాహారంతోనే తల్లీబిడ్డ క్షేమం

బోయినపల్లి, సెప్టెంబర్ 11 : అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పౌష్టికాహారంతో తల్లీబిడ్డ క్షేమంగా ఉంటారని గర్భిణులు తప్పకుండా తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నిర్మల కోరారు. బుధవారం కోరెంలో పోషణ్ అభియాన్‌లో భాగంగా చిన్నారులకు బాలింతలు, గర్భిణులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని విధిగా తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సుజాత, రమ ఉన్నారు.

చందుర్తి, సెప్టెంబర్ 11: మల్యాల గ్రామంలోని రెండో అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమంపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు జ్యోతి విద్యార్థులకు అంగన్‌వాడీ సేవలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఆటవస్తులు,కథల పుస్తకాలతో అవగాహన కల్పించారు. అలాగే బండపల్లి, మర్రిగడ్డ గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల్లో కూడా పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కథల పుస్తకాల ద్వారా అవగాహన కల్పించారు. ఇక్కడ అంగన్‌వాడీ ఉపాధ్యాయులు న్యాత పద్మ, బుర్ర రేణుక, విజయ ఉన్నారు.

షార్ట్ ఫిలిం పోస్టర్ ఆవిష్కరణ

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 11 : మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో డైరెక్టర్ తిప్పారవేణి బాలకిషన్ సారథ్యంలో నిర్వహిస్తున్న షాట్ ఫిలిం పోస్టర్‌ను ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్ చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు. నేటి కాలంలో తల్లితండ్రులను అనాథాశ్రమాలకు తరలిస్తున్న పరిస్థితులపై నిర్వహిస్తున్న ఈ షార్ట్ ఫిలిం మార్పు తీసుకురావాలని డైరెక్టర్ బాలకిషన్ ఎస్ఐ అభినందించారు. ఇక్కడ పోలీస్ సిబ్బందితోపాటు నటీనటులున్నారు.

మహిళల భద్రతే షీ టీం లక్ష్యం

చందుర్తి, సెప్టెంబర్ 11: మహిళల భద్రతే షీ టీం లక్ష్యమని ఏఎస్ఐలు ప్రమీల, ప్రియాంక స్పష్టం చేశారు. బుధవారం చందుర్తి మండలంలోని సనుగుల, లింగంపేట, ఎన్గల్ ప్రభుత్వ పాఠశాలలో శ్రీ శిశు సంక్షేమ, పోలీస్ శాఖ, ఆధ్వర్యంలో మహిళల భద్రత, సైబర్ క్రైమ్, ఆన్లైన్ మోసాలు, ఈవ్ టీజింగ్ తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థినులు ఈవ్ టీజింగ్‌కు గురైతే షీ టీం వెంటనే స్పందిస్తుందని, ప్రతి మహిళ, విద్యార్థీ ప్రశ్నించడాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఇక్కడ ఏఎస్ఐ బాపు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శంకరమ్మ, ఐసీపీఎస్ విజయ్‌కుమార్, చైల్డ్‌లైన్ సూపర్‌వైజర్లు రేణుక, అధ్యాపకులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

వైకుంఠ రథం వితరణ

చందుర్తి, సెప్టెంబర్ 11: సొంతూరిపై మమకారం, తండ్రి ఓదెలు జ్ఞాపకార్థం ఎన్నారై మోతె రాములు ముదిరాజ్ బుధవారం సుమారు రూ.3.50 లక్షల విలువైన వైకుంఠ రథాన్ని పంచాయతీకి అందించాడు. ఈ సందర్భంగాఎన్నారై మోతె రాములు ముదిరాజ్‌ను ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు అభినందించారు. మోతె రాములు ముదిరాజ్ మాట్లాడుతూ, సొంతూరిపై మమకారంతో తండ్రి ఓదెలు జ్ఞాపకార్థం పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. గ్రామ అభివృద్ధిలో తమ వంతు సహకారం అందిస్తూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఇక్కడ గ్రామస్తులు, ప్రజాప్రతినిధులున్నారు.


వైకుంఠ రథాన్ని పంచాయతీకి అందజేస్తున్న ఎన్నారై మోతె రాములు

గణనాథుడికి ఘనమైన పూజలు

చందుర్తి,సెప్టెంబర్11: వినాయక చవితి సందర్భంగా మండపాల్లో కొలువైన గణనాథుడు ఐదో రోజు ఘనమైన పూజలు అందుకున్నాడు. వినాయక మండపాల్లో కొలువుదీరిన గణపయ్యలను భక్తులతోపాటు రాజకీయ నేతలు దర్శించుకుని పూజలు నిర్వహించారు. పలు మండపాల్లో అన్నదానాలు, కుంకుమ పూజలు నిర్వహించడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. లింగంపేట వినాయకుని వద్ద బుధవారం సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేశ్ అన్నదానం నిర్వహించారు. మల్యాలలోని వినాయక మండపం వద్ద మాజీ జడ్పీటీసీ నాగం కుమార్ పూజలో పాల్గొన్నారు. ఇక్కడ గ్రామస్తులు, యువజన సంఘం సభ్యులున్నారు.

లింగంపేట వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ సెస్ చైర్మన్ అల్లాడి రమేశ్

వేములవాడలో హైడ్రా?

- రెండో బైపాస్ రహదారిలో అధికారుల సర్వే
- మూలవాగు బఫర్ జోన్‌కు హద్దులు • హైడ్రా తరహా తనిఖీలపై ప్రజల్లో ఆందోళన

పట్టణంలోని రెండో బైపాస్ రహదారి మూలవాగు పరిసరాల్లో హద్దులు నిర్ణయించేందుకు సర్వే చేస్తున్న ఇరిగేషన్, సర్వే విభాగం అధికారులు

వేములవాడ, సెప్టెంబర్ 11: ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాలు అక్రమమంటూ కూల్చివేతలతో రాష్ట్రాన్ని హడలెత్తిస్తున్న హైడ్రా ప్రస్తుతం జిల్లాలకు పాకినట్లు తెలుస్తున్నది. జిల్లాలో నియోజకవర్గ కేంద్రమైన వేములవాడ పట్టణం మూలవాగుకు పరీవాహక ప్రాంతంగా ఉంటుంది. అయితే గత బీఆర్ఎస్ హయాంలోనే మూలవాగు పరీవాహక ప్రాంతంలో మొదటి బైపాస్ రహదారిలో బఫర్ జోన్ హద్దులను నిర్ణయించి అధికారులు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. కాగా, తాజాగా బుధవారం మరోసారి రెండో బైపాస్ రహదారి ఆనుకొని ఉన్న మూలవాగు పరీవాహక ప్రాంతాన్ని బుధవారం అధికారులు సర్వే చేయడం కలకలం రేపింది. ఇది ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో సర్వేయర్, మున్సిపల్, ఇరిగేషన్ శాఖలకు సంబంధించిన అధికారులు పట్టణంలో సుమారు రెండు కిలోమీటర్ల పొడవు ఉన్న మూలవాగు బఫర్ జోన్ హద్దుల ఏర్పాటుకు సర్వే చేశారు. హద్దుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా దాదాపు 40 కట్టడాల వరకు గుర్తించినట్లుగా సమాచారం. అయితే కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు అధికార బృందం సర్వే చేపట్టడంతో హైడ్రా తరహాలో వేములవాడలో కూడా కూల్చివేతలు ఉంటాయన్న పుకార్లు షికారు చేస్తుండగా, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ సర్వేలో ఆర్డీవో రాజేశ్వర్, జిల్లా ఇన్‌చార్జి ఏడీ సర్వేయర్ వినయ్, డీఐ బాలచంద్రం, ఇరిగేషన్ డీఈ శ్రీనివాస్, సంపత్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

పోలీసు విధులకు ఆటంకం కలిగించిన ముగ్గురికి జైలు

వేములవాడ, సెప్టెంబర్ 11: పోలీసు విధులకు ఆటంకం కలిగించిన ముగ్గురికి వేములవాడ న్యాయస్థానం జైలు శిక్ష విధించిందని పట్టణ సీఐ వీరప్రసాద్ బుధవారం తెలిపారు. 2016 సంవత్సరంలో జాతర గ్రౌండ్ వద్ద విధులు నిర్వర్తిస్తున్న శ్రీకర్ అనే కానిస్టేబుల్, ఒకే వాహనంపై ముగ్గురు ప్రయాణిస్తుండగా తనిఖీ చేయడానికి ప్రయత్నించారు. ఈ సమయంలో ర్యాష్ డ్రైవింగ్‌తోపాటు కానిస్టేబుల్‌పై దాడిచేసి గాయపరిచిన ఎండీ రహీముద్దీన్, కూసం మధు, సంటి మహేశ్‌పై కేసు నమోదు అయిందని తెలిపారు. న్యాయస్థానంలో కేసు విచారణ జరిపిన న్యాయమూర్తి జ్యోతిర్మయి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల జరిమానాతోపాటు ఏడాది జైలు శిక్షను విధిస్తూ తీర్పు వెల్లడించిందని సీఐ తెలిపారు.

ఇంటర్‌లో ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు

వేములవాడ, సెప్టెంబర్ 11: వేములవాడ పట్టణంలోని మానాల తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల కళాశాలలో ఇంటర్ విద్యలో ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లకు ఆహ్వానం పలుకుతున్నట్లు ప్రిన్సిపాల్ ప్రతిభ బుధవారం తెలిపారు. ప్రాంతీయ సమన్వయాధికారి జాను నాయక్ ఆదేశాల మేరకు ఈనెల 12 నుంచి 15వ తేదీ వరకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు తీసుకుంటామని తెలిపారు. వేములవాడలోని కళాశాలలో బైపీసీలో 40, ఎంపీసీలు 40సీట్లు ఖాళీగా ఉన్నందున ఆసక్తి గల విద్యార్థినులు సర్టిఫికెట్లతో కోరుట్ల బస్టాండ్‌లోని కళాశాలలో సంప్రదించవచ్చునని తెలిపారు. వివరాలకు 8333925401 నంబర్‌లో సంప్రదించాలని ఆమె తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 11: తంగళ్లపల్లి మండలం అంకుసాపూర్‌లో అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యంను సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి, తంగళ్లపల్లి ఎస్ఐ సుధాకర్, పోలీసు సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. ఆటోలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నారనే సమాచారంతో తనిఖీలు చేయగా, ఓమ్ని ఆటోలో పీడీఎస్ బియ్యాన్ని గుర్తించి, రవాణా చేస్తున్న తంగళ్లపల్లి సరుగు బాలయ్యను అదుపులోకి తీసుకున్నారు. వాహనాన్ని ఠాణాకు తరలించి, 10 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. బాలయ్యతోపాటు అక్రమంగా రేషన్ బియ్యాన్ని కొంటున్న పాండుపై కేసు నమోదు చేశామని వారు వెల్లడించారు.

అధికార పార్టీలో చేరితేనే బిల్లులు

- మాజీ సర్పంచ్‌లకు ప్రలోభాలు
- సోషల్ మీడియాలో పోస్టులు

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 11: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు కావస్తున్నది. ప్రజల నుంచి సరైన మద్దతు దొరకకపోవడంతో పార్టీలో చేరేవారి కోసం కాంగ్రెస్ నాయకులు ప్రలోభాలు మొదలుపెట్టారు. పార్టీలో చేరితే పెండింగ్ బిల్లులు ఇప్పిస్తామని మభ్యపెట్టడంతో ఇద్దరు, ముగ్గురు మాజీ సర్పంచులు ఇది వరకే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అయినా వారికి బిల్లులు మంజూరు చేయించలేదు. ఈ క్రమంలో మాజీ సర్పంచులు కాంగ్రెస్‌లో చేరితే బిల్లులు వస్తాయని ఓ మాజీ సర్పంచ్ వాట్సాప్ గ్రూపులో పోస్టు చేయగా.. ముందుగా చేరిన వారికి బిల్లులు మంజూరు చేయించండి.. అని ఒకరు బదులిచ్చారు. అందరూ చేరితేనే బిల్లులు వస్తాయని మరో పోస్టు పెట్టడంతో మాజీలు అసహనం వ్యక్తం చేశారు. కాగా, ఈ పోస్టులు వైరల్‌గా మారాయి.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 11: ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని తోటి ఉపాధ్యాయులు బుధవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సన్మానించారు. ఈ సందర్భంగా మండల నోడల్ ఆఫీసర్ జీ కృష్ణహరి, శోభారాణి, కే ఎల్లారెడ్డిని శాలువాతో సన్మానించారు.

క్రీడలతో ఆరోగ్యం, మానసిక వికాసం

ముస్తాబాద్, సెప్టెంబర్ 11: క్రీడలు ఆరోగ్యానికి, మానసిక వికాసానికి ఉపయోగపడుతాయని ఎస్ఐ గణేశ్ పేర్కొన్నారు. మండలంలోని పోతుగల్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన ఎస్జీఎఫ్ పోటీల్లో విజేతలకు ఎస్ఐ బహుమతులు అందజేశారు. 10 పాఠశాలలు ఈ పోటీల్లో పాల్గొన్నాయన్నారు. ఇక్కడ ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయుడు అంకం శేఖర్ ఉన్నారు.

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 11: తంగళ్లపల్లిలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు. క్రీడలను ఎంఈవో దూస రఘుపతి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని, చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించా రు. ఇక్కడ ఉపాధ్యాయులు, విదార్థులున్నారు.

గంభీరావుపేట, సెప్టెంబర్ 11: మండల కేంద్రంలోని కేజీ టూ పీజీ విద్యా ప్రాంగణంలో బుధవారం మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలు ప్రారంభమయ్యాయి. మండలంలోని ఆయా పాఠశాలల బాలికలకు వాలీబాల్, ఖోఖో, పోటీలను మూడు రోజుల పాటు నిర్వహిస్తామని పీఈటీలు తెలిపారు. ఇక్కడ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు హమీద్, ఉపాధ్యాయులు, క్రీడాకారులున్నారు.

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 11 : మండలంలోని గాలిపెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అండర్-14, అండర్-17 ఎస్జీఎఫ్ క్రీడాకారుల ఎంపిక పోటీలను బుధవారం నిర్వహించారు. ఇందులో మండలంలోని అన్ని పాఠశాలల క్రీడాకారులు పాల్గొన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ అండర్-14, అండర్-17 విభాగాల్లో క్రీడాకారులను ఎంపిక చేశామని పీఈడీ సంపత్ రావు తెలిపారు. గురువారం బాలికలకు సెలెక్షన్స్ నిర్వహిస్తామన్నారు.

ముస్తాబాద్ : ఎస్జీఎఫ్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎస్ఐ గణేశ్ ఉపాధ్యాయులు

పట్టుపురుగుల పెంపకంతో లాభాలు

ముస్తాబాద్, సెప్టెంబర్ 11 : పట్టుపురుగుల పెంపకంతో అధిక లాభాలు పొందవచ్చని ఉద్యానవన పట్టు పరిశ్రమ జిల్లా అధికారి లత తెలిపారు. మండల కేంద్రంలోని గూడూర్ గ్రామంలో రాజు శర్మ నిర్వహిస్తున్న పట్టుపురుగు పెంపకాన్ని పరిశీలించారు. రైతులు లాభాదాయక పంటలపై దృష్టి పెట్టాలన్నారు. సబ్సిడీ ద్వారా మల్బిరేషన్ కోసం ఎస్సీ, ఎస్టీలకు నాలుగు లక్షల ప్లాంటేషన్‌లో కలిపి సబ్సిడీ ఉంటుందన్నారు. ఓసీ బీసీలకు మూడు లక్షలు సబ్సిడీ ఉంటుందన్నారు. ప్రభుత్వం పట్టు పరిశ్రమకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రాజకీయ పార్టీల నాయకులతో ఆర్డీవో సమావేశం

వేములవాడ రూరల్, సెప్టెంబర్ 11: వేములవాడ నియోజకవర్గ రాజకీయపార్టీల నాయకులతో బుధవారం వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాజేశ్వర్ మాట్లాడుతూ, ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త పునరీక్షణ కార్యక్రమం 2025లో భాగంగా బూత్‌స్థాయి అధికారులతో ఇంటింటి సర్వే ప్రారంభం అయిందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల లోకేషన్ల మార్పిడి, కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించారు. కార్యక్రమంలో రాజకీయ నాయకులు నరేందర్, నిత్యానంద రావు, హన్మాండ్లు, రామస్వామి, తహసీల్దార్ మహేశ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ సంపత్, ఎలక్షన్ నాయబ్ తహసీల్దార్ శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

మెగా హెల్త్‌క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

రుద్రంగి, సెప్టెంబర్ 11: మానాలలో ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో ఈనెల 13న నిర్వహించనున్న ఉచిత మెగా హెల్త్‌క్యాంప్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సీఐ వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్యులతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్‌క్యాంప్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రాజన్న ఆలయంలో గణనాథుడికి ఘనంగా పూజలు

వేములవాడ టౌన్, సెప్టెంబర్ 11: గణపతి నవరాత్రోత్సవాల సందర్భంగా వేములవాడ శ్రీ పార్వతీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో నాగిరెడ్డి మండపంలో కొలువుదీరిన గణనాథునికి బుధవారం విశేషపూజలు నిర్వహించారు. నాగిరెడ్డి మండపంలో కొలువుదీరిన గణనాథునివద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ ఆలయ ఆలయ అర్చకులు, వేదపండితులున్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

ముస్తాబాద్, సెప్టెంబర్ 11 : గ్రామీణ పేదలకు కంటి పరీక్షలు చేసి అవసరం ఉన్న వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయనున్నట్లు మెడ్‌విజన్ కంటి దవాఖాన నిర్వాహకులు తెలిపారు. మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం మండల రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ మెడ్ విజన్ కంటి దవాఖాన సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 36 మందికి కంటి పరీక్షలు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇక్కడ మండల రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి పప్పుల తుకారాం గాంధీ, పెద్దూరు బాలెళ్లు, కర్రెడ్ల ఎల్లారెడ్డి, సత్యం రెడ్డి, గరిపెల్లి అశోక్ కుమార్, సంఘ నాయకులు పిట్ల రాంగోపాల్, బాల్లెలం, గోవర్ధన్ రెడ్డి, యాదోజీ తదితరులున్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ముస్తాబాద్, సెప్టెంబర్ 11 : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని పీఆర్టీయూ మండలాధ్యక్షుడు గుమ్మడి బాలకిషన్ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో బుధవారం పీఆర్టీయూ కార్యవర్గ సభ్యుల సమావేశం అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఇక్కడ కార్యవర్గ సభ్యులతోపాటు శివకుమార్ శంకర్ బాబు, స్వామి, బుచ్చిరెడ్డి, వంశీకృష్ణ, ఉపాధ్యాయులు, తదితరులున్నారు.

మీడియా పేరుతో అక్రమాలు

- చింతల్‌ఠాణా కాలనీకి చెందిన మహిళ వనజ అరెస్ట్ • ఏఎస్పీ శేషాద్రినీ రెడ్డి

వేములవాడ, సెప్టెంబర్ 11: మీడియా పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న వేములవాడ మండలంలోని చింతల్‌ఠాణా గ్రామానికి చెందిన మహిళ చొక్కారపు వనజను అరెస్టు చేసి రిమాండ్ తరలించామని వేములవాడ ఏఎస్పీ శేషాద్రినీ రెడ్డి తెలిపారు. బుధవారం ఆమె వెల్లడించిన వివరాలిలా ఉన్నాయి. వనజ కొంతకాలంగా తాను ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్నానని గ్రామాల్లోని యువతకు మోసపూరితమైన మాటలను చెప్పి పెద్దఎత్తున డబ్బులు వసూలు చేసిందని పేర్కొన్నారు. మీడియాలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తానని, అక్రిడిటేషన్ కార్డులు ఇప్పించడమే కాకుండా డబుల్ బెడ్రూం ఇండ్లు, ప్లాట్లు, ప్రభుత్వ అసైన్డ్ భూములను కూడా ఇప్పిస్తానని మోసాలకు పాల్పడుతున్నదని తెలిపారు. ఇందులో భాగంగానే 2019 సంవత్సరంలో చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన రొండి చంద్రయ్య నుంచి రూ.16లక్షలు, రామన్నపేటకు చెందిన రైతు ఆరుట్ల ఆది మల్లయ్యకు కూడా మూడెకరాల వ్యవసాయ భూమిని తంగళ్ళపల్లి మండలం సారంపల్లి వద్ద ఇప్పిస్తానని నమ్మించి రూ.10 లక్షలు తీసుకొని మోసానికి పాల్పడిందని తెలిపారు. మోసాలకు పాల్పడుతున్న వనజను సహకరించిన మల్యాల గ్రామానికి చెందిన పీసరి శ్రీనివాస్‌ను అరెస్టు చేసి రిమాండ్ తరలించామని తెలిపారు.

పంటల పరిశీలన

గంభీరావుపేట, సెప్టెంబర్ 11: మండలంలోని ఆయా గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షాలతో దెబ్బతిన్న పంట చేలను బుధవారం వ్యవసాయాధికారులు పరిశీలించారు. ఏరవాక కేంద్రం కోఆర్డినేటర్ మదన్ మోహన్‌రెడ్డి వరి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు పలు సూచనలు చేశారు. ఇక్కడ వ్యవసాయ విస్తీర్ణాధికారులు సాయి, ప్రవీణ్, రైతులున్నారు.

నేడు రాజన్న హుండీ లెక్కింపు

వేములవాడ టౌన్, సెప్టెంబర్ 11 : వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వరస్వామివారి హుండీ లెక్కింపును నేడు గురువారం ఉదయం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో వినోద్‌రెడ్డి తెలిపారు. ఓపెన్ శ్లాబ్‌పై ఉదయం 8 గంటలకు నిర్వహించే ఈ హుండీ లెక్కింపులో ఆలయ అధికారులు, సిబ్బంది విధిగా హాజరుకావాలని వారు వెల్లడించారు.

రేషన్ షాపులకు దరఖాస్తుల స్వీకరణ

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 11 : మండలంలోని నాలుగు గ్రామాలకు రేషన్ దుకాణాల నిర్వహణకు దరఖాస్తులు బుధవారం స్వీకరించామని తహసీల్దార్ ఫారుర్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని గాలిపెల్లి, ఆరెపల్లి, పత్తికుంట పల్లి, గొల్లపల్లి గ్రామాల్లో ఖాళీగా ఉన్న రేషన్ దుకాణాల నిర్వహణకు 33 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

ఎస్సారార్‌కు కొనసాగుతున్న ఇన్‌ఫ్లో

బోయినపల్లి, సెప్టెంబర్ 11 : బోయినపల్లి మండలం మాన్వాడ శ్రీరాజరాజేశ్వర జలాశయానికి బుధవారం 13,500 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చినట్లు జలాశయం ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. దిగువకు 6,550 క్యూసెక్కుల నీటిని వదలనున్నట్లు తెలిపారు. జలాశయం 27.54 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యానికి 23.53 టీఎంసీలకు చేరినట్లు తెలిపారు. జలాశయానికి ఇన్‌ఫ్లో కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.

అభివద్ధి పనుల పరిశీలన

బోయినపల్లి, సెప్టెంబర్ 11 : రాజన్నపేటతోపాటు మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను జడ్పీ సీఈవో వినోద్ పరిశీలించారు. రాజన్నపేటలో సీసీ రహదారి నిర్మాణాన్ని పరిశీలించి నాణ్యతలో రాజీపడవద్దని కోరారు. ఆయన వెంట ఎంపీడీవో జయశీల ఉన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

వేములవాడ, సెప్టెంబర్ 11: గణేశ్ మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యలపై అగ్నిమాపక అధికారి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వాహకులకు అవగాహన కల్పించారు. ప్రతిరోజు మండపాలను సందర్శిస్తూ ప్రమాదాలపై అవగాహన కల్పించామని తెలిపారు.

దోమల మందు పిచికారీ

వీర్నపల్లి, సెప్టెంబర్11: మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ఆదర్శ పాఠశాలలో దోమల నివారణ మందు పిచికారీ చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల మందు పిచికారీ చేయిస్తున్నట్లు జిల్లా మలేరియా సబ్ యూనిట్ అధికారి భూక్యా మోహన్‌నాయక్ తెలిపారు.

మత విద్వేషాలు రెచ్చగొడితే చర్యలు

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 11: మత విద్వేషాలను రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో పోస్టులు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ బీ శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. మత విద్వేషాలపై పోస్టులు, ఫేక్ మెస్సేజ్‌లు, పోస్టు చేసినా వాటిని ఫార్వర్డ్ చేసినా చర్యలు తప్పవన్నారు. ఇందుకు గ్రూప్ అడ్మిన్‌పై కూడా కేసు నమోదు చేస్తామని తెలిపారు.

విద్యుర్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలి

బోయినపల్లి, సెప్టెంబర్ 11 : మారుతున్న పరిస్థితుల్లో కాలానుగుణమైన బోధనతోపాటు విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయాలని డీఈవో రమేశ్ కుమార్ కోరారు. బుధవారం విలాసాగర్ జడ్పీ పాఠశాలలో ఉపాధ్యాయుల న్యాక్ శిక్షణ తరగతుల్లో భాగంగా ఆయన మాట్లాడారు. విద్యార్థుల్లో ప్రతిభ ఆధారంగా ఆయా సబ్జెక్టులో ఉన్న ఆసక్తిని పెంపొందించి భవిష్యత్‌లో రాణించేలా బోధన చేయాలన్నారు. ఆయన వెంట ఇన్‌చార్జి డీఈవో శ్రీనివాస్ దీక్షితులు, ఎంఎన్‌వో శ్రవణ్‌కుమార్, హెచ్ఎంలు శ్రీనివాస్, సత్యనారాయణ ఉన్నారు.

ఓటరు నమోదు ప్రక్రియ పరిశీలన

వీర్నపల్లి, సెప్టెంబర్11: మండల కేంద్రంతో పాటు కంచర్లలో ఓటరు నమోదు ప్రక్రియను ఇన్‌చార్జి తహసీల్దార్ మారుతి రెడ్డి బుధవారం పరిశీలించారు. బీఎల్‌వోలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు నమోదు చేయాలన్నారు. జాబితాలో తప్పులు సవరణ చేయాలని సూచించారు. మరణించిన ఓటర్లను గుర్తించి, తొలగించాలని ఆదేశించారు. ఆయన వెంట ఆర్ఐ ప్రవీణ్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

17న ప్రజా పాలన దినోత్సవం

కలెక్టరేట్, సెప్టెంబర్ 11 : ఈనెల 17న ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో జాతీయ జెండాను ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యుడు ఆవిష్కరించనున్నారు. ఈ మేరకు బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ కొమిరే వెంకటి, S/o కొమిరే శంకర్, R/o. ఆత్మకూర్ గ్రామము, మెట్‌పల్లి మండలం, జగిత్యాల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన కూలిన ఇళ్లు H.No. 6-54/8, మరియు దీని యొక్క ఖాళీస్థలం మొత్తం విస్తీర్ణం: 438 చ.గజాలు, పెద్దూర్ గ్రామం, సిరిసిల్ల మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 11-09-2024 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్‌సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధర్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ జెట్టి అజయ్ కుమార్, S/o పర్శరామ్, R/o. R&R కాలనీ, సంకేపల్లి గ్రామం, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం, దీని యొక్క ప్లాట్ నెం. 439, దీని యొక్క విస్తీర్ణం: 242 చ.గజాలు, దీని యొక్క సర్వేనెంబరు 381, R&R కాలనీ, సంకేపల్లి గ్రామం, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 11-09-2024 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్‌సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధర్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ ఈడుగురాల అనిత, W/o చేరల ఉదయ్‌కుమార్, R/o. నర్మల గ్రామం, గంభీరావుపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన గూన ఇల్లు H.No. 4-55, మరియు దీని యొక్క ఖాళీస్థలం మొత్తం విస్తీర్ణం: 311 చ.గజాలు, నర్మల గ్రామం, గంభీరావుపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 11-09-2024 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్‌సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధర్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOTS FOR SALE
★Hyd. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ మహేశ్వరం, ముచ్చర్ల, కందుకూరులో ప్లాట్లు, విల్లాలు, ఇండ్లు ఫర్ సేల్... మీ పిల్లల బంగారు భవిష్యత్తు... శ్రీశైలం హైవే. Cont: 8008091512.
NT-332647

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189